



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ

పేలుతున్న ధరలు....



కర్నూలు ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలు

పెరిగిన టపాసుల ధరలు

కొనుగోలుకు సామాన్యుల అనాసక్తి

టపాసుల ధరలు మండుతున్నాయి. గతేడాది కంటే ధరలు పెరగడంతో టపాసులను కొనేందుకు సామాన్యులు ఆసక్తి చూపడం లేదు. ధరల పెరుగుదలతో వ్యాపారాలపై ప్రభావం పడే అవకాశం ఉందని వ్యాపారస్తులు అంటున్నారు..

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

దీపావళి అంటేనే అందరికీ గుర్తుకొచ్చేది కాకపూల వెలుగులు, టపాసుల ఢాం..ఢాం శబ్దాలు. చాలా మంది అవి లేకుండా దీపావళి పండుగ జరుగదు. దీపావళికి కొనుగోలు చేసే టపాసుల ధరలు ఈ ఏడాది మండుతున్నాయి. గతేడాది కంటే 20 నుంచి 25 శాతం వరకూ ధరలు పెరగడంతో సామాన్యులు టపాసులను కొనేందుకు ఆసక్తి చూపడం లేదు. మరికొంత మంది తక్కువ మొత్తంలో కొనుగోలుతో సరిపెట్టుకుంటున్నారు. ఇద్దరు చిన్నారుల కోసం పది రకాల టపాసులు కొనాలన్నా కనీసం రూ.2వేల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోంది. మధ్య రకం స్ప్రింక్లర్స్(కాకరపూలు) గతేడాది రూ.60 నుంచి రూ.70 ఉండగా ప్రస్తుతం రూ.80 నుంచి రూ.90 ఉన్నాయి. చిచ్చుబుడ్డి బాక్స్ గతేడాది రూ.150 ఉండగా రూ.200కు పెరిగింది. పెన్సిళ్ల గతేడాది రూ.120 ఉండగా రూ.170కు పెరిగాయి. తాళ్ల గతేడాది రూ.120 ఉండగా ఈ ఏడాది రూ.150కు పెరిగాయి. 1000 వాలా టపాసులు గతేడాది రూ.350 విక్రయించగా ఈ ఏడాది రూ.450కు విక్రయిస్తున్నారు. రూ.500 వెచ్చిస్తే కనీసం 3 రకాలు కూడా రావడం లేదు. అధిక ధరల వల్ల చాలా దుకాణాల్లో ఫ్యామిలీ ప్యాక్‌లు తేవడమే మానేశారు. కర్నూలు నగరంలోని ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో టపాసుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 100 స్టాళ్లలో టపాసుల విక్రయాలను ప్రారంభించారు. నంద్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 74 దుకాణాలను ఏర్పాటు చేశారు. టపాసుల ధరలు పెరగడంతో వ్యాపారాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

దీపాలకు తగ్గిన గిరాకీ

దీపావళి పేరులోనే ఉండే దీపాలకు గిరాకీ తగ్గింది. అందరూ టపాసుల కొనుగోళ్లకు ప్రాధాన్యతను ఇస్తుండటంతో దీపాలు, మట్టి ప్రమిదల వ్యాపారులు కొనుగోలుదారులు లేక వెలవెలబోయాయి. గతేడాదితో పోలిస్తే చాలా తక్కువ మొత్తంలో విక్రయాలు జరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. కర్నూలు నగరంలోని ఎస్‌టిబిసి కళాశాల మైదానంతో పాటు మద్దూర్ నగర్, ప్రభుత్వ ఆస్పత్రి పరిసరాలలో దీపాలు, మట్టి ప్రమిదాలు విక్రయించేందుకు చిరు వ్యాపారస్తులు దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో 20 దుకాణాలు, ఇతర ప్రాంతాల్లో మరో 30 దుకాణాల వరకు ఏర్పాటు చేశారు. కర్నూలు నగరంలోని శరీఫ్ నగర్, కృష్ణానగర్, కల్లూరు ఎస్టేట్ తదితర ప్రాంతాలకు చెందిన వారు ఈ దీపాల విక్రయ దుకాణాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది దుకాణాలు పెరిగినా, కొనుగోలుదారులు లేకపోవడంతో ఆశించిన స్థాయిలో విక్రయాలు జరగలేదు. దీంతో ఈ దీపావళికి నష్టాలు మూటగట్టుకోవాల్సిందేనని వ్యాపారులు చెబుతున్నారు.

బాణసంచా కొనేటట్లు లేదు

పెరిగిన ధరల వల్ల బాణసంచా కొనే పరిస్థితి లేదు. గత ఏడాదితో పోలిస్తే 10 నుంచి 20 శాతం వరకు ధరలు పెరిగాయి. కనీసం రూ.వెయ్యి పెట్టినిదే ఏం రావడం లేదు. ఉన్న వాటితోనే పిల్లలకు సర్దుకోవాల్సి వస్తోంది.

- అశోక్, కర్నూలు.

రోడ్డుకు ఇరువైపుల మట్టి వేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

రోడ్డుకు ఇరువైపుల మట్టి వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో సిపిఎం గ్రామ నాయకులు అంజి అధ్యక్షతన స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. జి.రామకృష్ణ, మండల నాయకులు రాఘవేంద్ర మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. అందులో ప్రధానంగా ఉల్చాల నుండి కర్నూలుకు వెళ్లే ప్రధాన రహదారికి రెండువైపులా మట్టి లేక ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ముందు వచ్చే వాహనానికి దారి ఇవ్వడానికి కిందికి దిగే పరిస్థితి లేదన్నారు. దానివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని మనుషులు చనిపోతున్నారని తెలిపారు. ఒక్క నెలలోనే 5 మంది ప్రమాదాలకు గురికాగా ఒకరు మరణించారని మిగతావారు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా మట్టి వేయడానికి ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని అన్నారు. అందుకే ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రమాదాల నివారణ కోసం సురక్షితమైన ప్రయాణం కోసం రోడ్డుకి రెండు వైపులా మట్టివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే కూటమి ప్రభుత్వాన్ని సమస్యలు పరిష్కరించలేని చరిత్ర హీనులుగా ప్రజలు గుర్తించుకుంటారని విమర్శించారు. గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాగునీరు 10 నుండి 15 రోజులకు ఒకసారి వస్తున్నాయని, డ్రైనేజీ సమస్యలు ఎక్కడి కక్కడే ఉన్నాయని గ్రామంలోని ప్రధాన కూడలిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం గ్రామ ప్రజల సహకారంతో భవిష్యత్తులో దశల వారి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఎం నాయకులు అబ్దుల్లా, ప్రకాష్, హరి కిషన్ రెడ్డి, రాము, గోవర్ధన్, మద్దిలేటి, కృష్ణ నాగేష్, భీమేష్, వెంకటేష్,పెద్ద నాగన్న, బడే సాహెబ్, శ్రీనివాసులు, రఘువరన్, శివ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని మంత్రి టిజి. భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలను ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు..చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకుంటున్న దీపావళి పండుగ సందర్భంగా ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగి, వెలుగులు నిండాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు.

ప్రజా ఉద్యమాలతోనే నగరాభివృద్ధి

- కర్నూలు అభివృద్ధికి రూ.2 వేల కోట్లివ్వాలి - మోడీ సభకు రూ.400 కోట్లు వృథా

సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో ఉపాధి లేక యువత అల్లాడుతుంటే పాలకుల నిర్లక్ష్యం తో అభివృద్ధి ఫలాలు కొందరికే లభిస్తున్నాయని, పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ప్రజా ఉద్యమాలు చేసినప్పుడే నగరం అభివృద్ధి చెందుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు అన్నారు. ఆదివారం కర్నూలు జిల్లా పరిషత్ ఎంపిపి హాలులో సిపిఎం న్యూ సిటీ నగర కార్యదర్శి టి.రాముడు అధ్యక్షతన కర్నూలు నగర అభివృద్ధిపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన బాబురావు మాట్లాడారు. నగరాల్లో జనాభా పెరిగినంత వేగంగా కావలసిన కనీస అవసరాలు తీర్చడంలో పాలకులు, అధికారులు దృష్టి సారించడం లేదని అన్నారు. పాలకులు కార్పొరేట్ల కోసమే పని చేస్తున్నారని, ప్రజల కోసం, నగరాల అభివృద్ధి కోసం కాదని చెప్పారు. నగరం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ప్రజా ఉద్యమాల వారసత్వంతో ముందుకు వెళ్లాలని సూచించారు. పాలకుల నిర్లక్ష్యం వల్లనే అభివృద్ధి శూన్యంగా ఉందన్నారు. కర్నూలు నగరంలోని టిడ్కో కాలనీలో పదివేల ఇల్లు నిర్మించి రూ.100 కోట్ల ధనం వృధా చేశారని చెప్పారు. మోడీ సభకు ఖర్చుపెట్టిన ధనాన్ని టిడ్కో గృహాలకు పెట్టి చిన్న చిన్న పరిశ్రమలు పెట్టిఉంటే అందరూ అక్కడ చేరి సుఖ జీవనం చేసే వారిని అన్నారు. ఏది అభివృద్ధి కావాలన్నా ప్రభుత్వ విధానాలు మారాలన్నారు. పిచ్చి తుగ్లక్ పరిపాలన గుర్తు చేసే విధంగా చెత్త పై పన్ను వేశారన్నారు. పోరాటాలు ద్వారానే చెత్త పన్ను రద్దయిందని అన్నారు. పట్టణ సంస్కరణలు, పట్టణ వినాశనంగా ఉన్నాయని చెప్పారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర పేరుతో భవిష్యత్తులో ఇంటి పన్నులో చెత్త పన్ను కలిపి వసూలు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందన్నారు. మురికివాడల అభివృద్ధి చేయకుండా ఆస్తి విలువను బట్టి ప్రతి సంవత్సరం 15శాతం పన్నులు పెంచుతున్నారని అన్నారు. మోడీ మళ్ళీ మళ్ళీ గెలవాలి అంటున్నారు. దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకా అని ప్రశ్నించారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగి అన్ని ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి చెందాలని చెప్పారు. నగర సమగ్ర అభివృద్ధి పౌర సౌకర్యాల కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం నుండి రాష్ట్రానికి, నగరానికి నిధులు కేటాయించి హేతుబద్ధమైన పన్ను విధానాలు ఉండాలన్నారు. ఆదర్శవంతమైన ప్రణాళిక కేరళ రాష్ట్రంలో ఉందని చెప్పారు. జనాభాకనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మానవుని అత్యవసరమైన అవసరాల్లో నీరు, ఇల్లు, చౌకగా ఆహార ధాన్యాలు అందించే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని సూచించారు. నగరాలు ప్రజల కోసం ఉండాలన్నారు. నగర అభివృద్ధి కోసం పౌర సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కర్నూలు నగరాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య, రాజధానికి వెళ్లేందుకు ఇంటర్సిటీ రైలు మార్గం ఏర్పాటు చేసి నడపాలన్నారు. ఎన్‌టిఆర్ గార్డెన్ తరహాలో జోహారాపురం డంప్‌యాడ్ స్థలంలో పార్కును అభివృద్ధి చేయాలన్నారు. జనాభా కనుగుణంగా నగర విస్తీర్ణాన్ని బట్టి నీటి సమస్య పరిష్కారం కోసం అదనపు ఎస్‌ఎస్‌ట్యాంక్ నిర్మాణం చేయాలన్నారు. విద్యా, వైద్యం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నగరంలో మోడీ సభ ఏర్పాటు చేసి మ్యాన్ పవర్ ను 15 రోజులపాటు వృధా చేశారన్నారు. దాదాపు రూ.400 కోట్లు ఖర్చు చేసిన నగరానికి ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను రైల్వే బోర్డు మెంబరుగా ఉన్నానని, రైల్వే స్టేషన్‌కు రూ.20 కోట్లు మంజూరు అయ్యాయని చెప్పారు. రైల్వే స్టేషన్ పడమటి వైపు రూ.44 కోట్లు మంజూరు అయ్యి పనులు జరుగుతున్నాయని చెప్పారు. 2025 నాటికి రైల్వే అభివృద్ధి జరగాల్సి ఉండేదని నిధులు లేక పనులు ఆగిపోయాయని చెప్పారు. ఏ క్యాంపు కాలనీ నాయకులు మహేశ్వర్ రెడ్డి ఏ క్యాంప్ కాలనీ అసోసియేషన్‌గా ఏర్పడి తాము చేసిన పనులను గురించి వివరించారు. టీచర్స్ అసోసియేషన్ నాయకులు చాంద్‌బాషా మాట్లాడుతూ యూనివర్సిటీల అభివృద్ధికి ప్రభుత్వం పై ఒత్తిడి చేసి, యునాని కాలేజీపై కూడా దృష్టి పెట్టాలన్నారు. నగరంలో మాల్స్‌కు బదులుగా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఐటిని అభివృద్ధి చేయాలని సూచించారు. విశ్రాంత అర్థశాస్త్ర ప్రొఫెసర్ ఎస్.మన్సూర్ రెహ్మాన్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఉన్న 300 పార్కులను అభివృద్ధి చేయకపోవడంతో కబ్జాలకు గురవుతున్నాయని చెప్పారు. నగరంలో లక్ష జనాభాకు ఒక లైబ్రరీ ఉండాల్సింది పోయి జిల్లా కేంద్రంలో ఒకే ఒక గ్రంథాలయం ఉండడం శోచనీయమన్నారు. యూనివర్సిటీలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. 1852లో ప్రభుత్వ వైద్యశాల 122 ఎకరాల్లో ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోవడం లేదని చెప్పారు. శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల మాట్లాడుతూ ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుండా కర్నూలు నగరాభివృద్ధి కోసం అందరూ సహకరించాలని, అవసరమైతే పోరాడా లని, అందుకు సిపిఎం ముందుంటుం దన్నారు. నదుల వరద రక్షణ గోడలు కోసం నిధులు మంజూరు చేస్తే తర్వాత వచ్చిన పాలకులు పట్టించుకోకపోవడంతో ఆ నిధులు వెనక్కి పోయాయని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, వివిధప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



నగర సమగ్రాభివృద్ధి సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు



మాట్లాడుతున్న జవహర్ లాల్

ప్రభుత్వానికి అండగా ఉంటాం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తే అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎపిఎన్‌జిఒ సంఘం నగర అధ్యక్షుడు కాశన్న పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు నగరంలోని ఎపిఎన్‌జిఒ హోమ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నేతలతో చర్చలు జరపడం స్వాగతిస్తున్నామన్నారు. డిఎవిడుదలతో పాటు ఇతర డిమాండ్లకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. రానున్న రోజుల్లో ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి బాసటగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇప్పుడు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎపి ఎన్‌జివోస్ అసోసియేషన్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నగర కార్యదర్శి రామకృష్ణ, ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, ఫార్మసిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగస్వామి, రాజేష్, హాస్టల్ వెల్ఫేర్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల హర్షం

- ఎపి ఎన్‌జిఒ సంఘం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి తీసుకున్న చర్యల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎపి ఎన్‌జిఒ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్ లాల్ పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఎను విడుదల చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందన్నారు. 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ప్రభుత్వం సూచనలు చేసిందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు డి.సాంబశివారెడ్డి, ఆర్‌వి.రమణ, జిల్లా కోశాధికారి భాస్కరనాయుడు, జిల్లా సమన్వయ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, వెటర్నరీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా చైర్మన్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు

లక్షల్లో పెట్టుబడి.. వేలల్లో పరిహారం...

- ఉల్లి రైతులు కంట కన్నీరు

- ఈ ఏడాది పెరిగిన సాగు విస్తీర్ణం

ప్రజాశక్తి-పత్తికొండ

ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదు అనే సామెత.. పాలకుల విధానాల వలన ఉల్లిసాగు చేసిన రైతు మాత్రం కష్టాల పాలవుతున్నారు. జిల్లాలో మొత్తం 45 వేల ఎకరాలకు పైగా ఉల్లిసాగుచేస్తే పత్తికొండ ఉద్యానవన శాఖ పరిధిలోని పత్తికొండ, తుగ్గలి,మద్దికేర, దేవనకొండ మండలాల్లోని సుమారు 20,000 ఎకరాలలో ఉల్లి సాగు చేశారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఉల్లి సాగు విస్తీర్ణం పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్, మే, జూన్ మాసాలలో బోరు బావులు ద్వారా ఉల్లి సాగుచేసిన రైతులు పంట చేతికి వచ్చే సమయానికి గిట్టుబాటు ధర లేకపోవడంతో కొందరు రైతులు పంట పొలాల్లోని వదిలేశారు. ఇప్పటివరకు 5,970 ఎకరాలలోని ఉల్లి పంటను కోతకోసి మార్కెట్ తీసుకుని వెళ్లి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ రైతులు అమ్ముకున్నారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షాధారంపై ఆధారపడి జూన్, జూలై మాసాలలో ఉల్లి సాగు చేశారు. ఒక ఎకరా ఉల్లి పంట పంట చేతికొచ్చే సమయానికి ఎరువులు, పిచికారి మందులతో పాటు కూలీ ఖర్చులు కలుపుకొని రూ. ఒకలక్ష రూపాయల పెట్టుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో ఏం చేయాలో తెలియక రైతులు అయోమయంలో ఉన్నారు. కనీసం పంటకు గిట్టుబాటు ధర లభిస్తుందే భరోసా ఇవ్వని రోజులొచ్చాయని కన్నీరు మున్నీరవులున్నారు. రెవిన్యూ , వ్యవసాయ అధికారులు పట్టీపట్లనట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెబుతున్న మాటలు మాటలకే పరిమితమయ్యాయి. ఉల్లి పంట ఎకరా పంట సాగు చేయడానికి లక్ష రూపాయలు ఖర్చవుతుంటే రూ. 25,000 నష్టపరిహారం ప్రకటించడం పట్ల రైతు సంఘం నాయకులు మండి పడుతున్నారు. ప్రభుత్వాలు రైతులు పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో పుట్టగతులు ఉండవని మేధావులు హెచ్చరిస్తున్నారు.



ధర లేకపోవడంతో ఉల్లి పంటను ట్రాక్టర్‌తో దున్నేస్తున్న రైతు

పంట నమోదు తప్పనిసరి...



రాష్ట్ర ప్రభుత్వం అందించే నష్టపరిహారం కావాలంటే ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి. ఉల్లి పంట 110-120 రోజుల తర్వాత కోత కోసి గ్రేడింగ్ బాగా చేసుకుంటే మంచి ధర లభిస్తుంది.

- పత్తికొండ హార్టికల్చర్ ఇంచార్జ్ అధికారి రఘువరన్.

ఎకరాకు రూ.30 వేలివ్వాలి



ఉల్లి సాగుచేసిన ప్రతి రైతుకు తక్షణమే రూ.30 వేల నష్టపరిహారం రైతుల ఖాతాలోకి జమ చేయాలి. పంటకు గిట్టుబాటు ధర లేక అనేక మంది రైతులు పంట పొలాలను పశువులకు వదిలేస్తున్నారు. రైతులను ఆదుకుంటామని చెప్పి కాలయాపన చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

- ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు రంగారెడ్డి.

నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నాం



నాలుగు ఎకరాల్లో ఉల్లి సాగు చేశాను. ఎకరాకు రూ.50వేల వరకు ఎరువులు పిచికారి మందులకు ఖర్చు పెట్టాను. ఎకరా మొత్తం సాగుకు రూ.లక్షకు పైగా ఖర్చుచేశాను. పంట చేతికొచ్చే సమయానికి ధర లేకపోవడంతో ఏం చేయాలో దిక్కు తోచడం లేదు. ప్రభుత్వం ఇచ్చే నష్ట పరిహారం వస్తే ఉల్లి పంటను తొలగించి మరో పంట వేసుకోవడానికి ఉపయోగపడుతుందని ఎదురుచూస్తున్న. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఇబ్బందులు పడుతున్నా..

- రైతు వన్నూరు సాహెబ్, హోసూరు, పత్తికొండ మండలం.



మాతృదర్శనం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

అమ్మ కవిత్వం అజరామరం

- చంద్రశేఖర కల్కూర

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

భారతీయ సాహిత్యంలో ఇప్పటివరకు అమ్మపై ఎంతమంది కవులు రాసినా అది నిత్య నూతనంగానే ఉంటుందని అమ్మపై రాసిన కవిత్వమే అజరామరమని గాడిచర్ల ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు కురాడి చంద్రశేఖర కల్కూరా అన్నారు. ఆదివారం కర్నూలు పింగళి స్వర్ణ తెలుగు తోటలో చెగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రచించిన మాతృదర్శనం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం రాష్ట్ర నాయకులు కావెం సుబ్బలక్ష్మమ్మ సభాధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ అమ్మ గూర్చి దాదాపు 710 పద్యాలతో ఈ మాతృదర్శనం పుస్తకం అమ్మతనాన్ని వివరిస్తుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో విలువలు అంతరిస్తున్న సందర్భంలో అమ్మ గూర్చి రాయడం గొప్ప విషయమని అన్నారు. సాహిత్యంలో ఎన్నో వస్తువులు ఉండవచ్చని అమ్మను మించిన వస్తువు ఉండదని అన్నారు. ఆధునిక పోకడలతో సాంకేతిక పరిజ్ఞానంతో విలువలు అంతరిస్తున్న సమాజంలో నైతిక మానవతా విలువలు నేర్పేది ఇప్పటికీ ఎప్పటికీ అమ్మ మాత్రమేనని అన్నారు. ప్రతికవి అమ్మ గురించి రాసే ఉంటారని కానీ అమ్మతనం రాయాల్సిన అవసరం ఉందని, అమ్మ పడేబాధలు ఈ ప్రపంచానికి తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలుగు భాషా వికాస ఉద్యమం రాష్ట్ర నాయకులు జెఎస్‌ఆర్‌కె.శర్మ అమ్మపై రాసిన పద్యాలను చదివి వినిపించారు. పుస్తకాన్ని సమీక్షించిన డాక్టర్ కె.చంద్రమౌళిని మాట్లాడుతూ అమ్మ పై రాసిన ఈ పద్య సంపుటి తెలుగు సాహిత్యంలో నిలిచిపోతుందన్నారు. కవి తన హృదయాన్ని ఆవిష్కరించాడని అన్నారు. నరసం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ దండేబోయిన పార్వతి దేవి మాట్లాడుతూ ఈ మాతృదర్శనం కవిత్వం చదవడం వల్ల ప్రతి ఒక్కరికి నైతిక మానవతా విలువల పట్ల మరింత గౌరవం పెరుగుతుందని అన్నారు. సామాజికవేత్త ముద్రిక భాస్కర్ మాట్లాడుతూ చెవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమాజానికి అవసరమైన కవిత్వాన్ని అందిస్తున్నారన్నారు. కవి చెగిరెడ్డి మాట్లాడుతూ తన సాహిత్య సృజన 1991 నుండి ప్రారంభించామని, ఇప్పటివరకు 30 పుస్తకాలు తీసుకొచ్చానన్నారు. సామాజిక చైతన్యంతో శాస్త్రీయ దృక్పథంతో రచనలు చేశానని అన్నారు. నిరంతరం సాహిత్య సృజన చేయడం వల్ల వర్తమానసాహిత్యంలో ఒకఒరవడిని సృష్టించగలిగానని అన్నారు. సమావేశంలో కవులు జి.వెంకటకష్ణ, శ్రీనివాస మూర్తి, మారుతి పౌరోహితం, డాక్టర్ హరికిషన్, ఎస్‌డివి అజీజ్, సవ్వప్ప గారి ఈరన్న, సాహితీ స్రవంతి జిల్లా గౌరవాధ్యక్షులు ఎంపిబసవరాజు, గౌరెడ్డి హరిచంద్ర రెడ్డి, కథా రచయిత మధుసూదన శర్మ, ఆద్య మెడికల్ అధినేత అవిజ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పింగళి సూరన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కవిని ఘనంగా సన్మానించారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుందాం

- వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పేదలకు వైద్యవిద్య అందించే ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని కోటి సంతకాలతో అడ్డుకుందామని వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్ రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ఎస్‌వి. విజయ మనోహరి పిలుపునిచ్చారు. ఆదివారం కర్నూలు 6వ వార్డు బేకార్‌కట్ట వీధిలో ఇంటింటికెళ్లి కోటి సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు, సామాన్యులు, మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలని గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ప్రకారం శంకుస్థాపన చేపట్టి పనులు ప్రారంభించారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మెడికల్ కళాశాలల పనులు నిలిపివేసి ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టాలని సిఎం చంద్ర బాబు నాయుడు చూడటం దారుణమన్నారు. జగనన్నకు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే పిపిపి విధానాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. పిపిపిని విరమించేంత వరకు వైసిపి ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. ప్రజల్లోనూ కూటమి తీరుపై తీవ్ర వ్యతిరేకత వస్తోందని, ప్రజాభిప్రాయాన్ని తీసుకొని గవర్నర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామన్నారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, పిజి రాంపుల్లయ యాదవ్, పిజి నరసింహులు యాదవ్, కిషన్, వస్తాద్, బాబూభాయ్, చాంద్ కార్పొరేటర్ జుబేర్, ఫిరోజ్, సర్వేష్ రెడ్డి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ప్రభుత్వం స్పందించి వలసలను ఆపాలి

వలస కూలీలతో మాట్లాడుతున్న సిపిఎం నేత వెంకటేశులు

ప్రజాశక్తి - కోసిగి

కోసిగి మండలంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించి వలసలను నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని దుద్ధి గ్రామ వ్యవసాయ కూలీలు బొలోరోలో ఉపాధి కోసం కర్ణాటక రాష్ట్ర సైదాపురంకు వలస వెళుతున్న వారితో ఆయన మాట్లాడారు. అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బ తినడంతో గ్రామాల్లో పనులు లేక పోవడం వల్ల కుటుంబ పోషణ ఇబ్బందికరంగా ఉందన్నారు. అంతేకాకుండా పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చే మార్గం కానరాక వలసలు పోతున్నామని వ్యవసాయకూలీలు చెప్పారు. మండలం నిత్యం కరువు కాటకాలకు నిలయమైందని, సాగునీరు సౌకర్యం లేక కేవలం వర్షాధారం మీద పంటలు సాగు చేయడం వల్ల కేవలం ఇక్కడ నాలుగు నెలలు మాత్రమే పనులు ఉంటాయన్నారు. మిగతా రోజుల్లో కుటుంబ పోషణ కోసం పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చడానికి వలసలు పోవాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఈ ప్రాంతంలో సాగునీరు ప్రాజెక్టులు నిర్మించి వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించి వలసలు ఆపాలన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం నష్టపోయిన రైతులకు పంట



వలస వెళ్తున్న కూలీలతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు వెంకటేశులు

నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల నాయకులు రాముడు , వీరేష్ , వెంకటేష్, వ్యవసాయ కూలీలు ఈరన్న , వీరేష్ , మూకయ్య , ఉల్లిగయ్య , మారెప్ప పాల్గొన్నారు.

కార్పొరేట్ల మెప్పు కోసం కార్మికుల హక్కుల పై దాడి

-సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ

ప్రజాశక్తి - దేవనకొండ

దేశంలో కార్పొరేట్ రంగసంస్థల అధిపతుల మెప్పుకోసం వారికి దేశ సంపదను దోచిపెట్టడానికి కార్మికులపైన, కార్మికుల హక్కులపైన దాడులు పెరిగాయని, ఆ దాడులను కార్మికులు ఐక్య పోరాటాలతో తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ కోరారు. ఆదివారం సిఐటియు మండల మహాసభ స్థానిక విబిఆర్ ప్రైవేట్ పాఠశాలలో ఆ సంఘం మండల అధ్యక్షులు పాండురంగడు, నాయకులు జ్యోతి, సుధాకర్‌ల అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశంలో నానాటికి పెరుగుతున్న ప్రైవేటీకరణ వలన కార్మికులు, అణగారిన వర్గాలు, యువజనులు ఉపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులపై నేటి ప్రభుత్వాలు దాడి చేస్తున్నాయన్నారు. పనిగంటలు, కనీస వేతనం, పని ప్రదేశంలో సౌకర్యాలు, సమ్మె హక్కు వంటి వాటిపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. విపరీతంగా పెరుగుతున్న ప్రైవేటీకరణ వలన రిజర్వేషన్లు కనుమరుగవుతున్నాయన్నారు. దీంతో అట్టడుగు వర్గాలు రిజర్వేషన్లు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని పేర్కొన్నారు. దేశ సంపాదన మొత్తాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే దుర్మార్గమైన రాజకీయాలు దేశంలో నడుస్తున్నాయన్నారు. వాటికి వ్యతిరేకంగా మాట్లాడితే మతం పేరుతో, జాతి పేరుతో, కులం పేరుతో దేశద్రోహులుగా ముద్ర వేస్తున్నారని విమర్శించారు. అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించి వ్యవస్థీకృత భారతదేశాన్ని హక్కులు లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. వీటిపై కార్మిక వర్గం అంతా ఐక్యంగా విస్తృత పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. అసంఘటితరంగా కార్మికులకు సమగ్రమైన కార్మిక చట్టం, స్కీం వర్కర్లకు కనీస వేతనాలు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపుపై ప్రభుత్వాలు నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులను ఎన్నికలలలో ఓట్లు వేసే యంత్రాలుగా గుర్తించే ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రారంభంలో అరుణ పతాకాన్ని బి.వీరశేఖర ఆవిష్కరించారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ

సిఐటియు మండల కార్యదర్శి అశోక్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. వివిధ గ్రామాల కార్మికులు ,వివిధ సంఘాల నాయకులు నాగేష్ ,పురుషోత్తం, మాభున్ని, అయ్యసావ్, నాగేంద్ర, లింగన్న, శాంతిరాజు , ఇనయతుల్లా, రామాంజనేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి సూరి, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహేంద్ర, ఆయా యూనియన్ల నాయకత్వం పెదరాయుడు, బలరాముడు రంగన్న , రాముడు, మహేష్ ,మధు, లోకయ్య, ఏలియా ,శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు మండల నూతన కమిటీ ఎన్నిక



సిఐటియు మండల అధ్యక్షులుగా పాండురంగడు, ఉపాధ్యక్షులుగా నాగేష్, సుధాకర్, జ్యోతి, కార్యదర్శిగా ముక్కెల్లఅశోక్, సహాయ కార్యదర్శులుగా కౌలుట్లయ్య,పరమేష్ ,అంజి, ఇనాయతుల్లాతో పాటుగా మరో 9 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వలసల నివారణకు చర్యలు తీసుకోండి

కలెక్టర్‌కు టిడిపి మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి వినతి

ప్రజాశక్తి-మంత్రాలయం

నియోజకవర్గంలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరిని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి కోరారు. ఇటీవల జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన ఆమెను ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన మంత్రాలయం నియోజకవర్గమని, అతివృష్టి, అనావృష్టి వల్ల తమ ప్రాంత ప్రజలు వలసలు వెళుతుంటారని తెలిపారు. దీని కారణంగా వలసలు వెళ్లే క్రమంలో తమ పిల్లలను కూడా వలసలకు తీసుకెళ్లి విద్యకు దూరమవుతున్నారని వివరించారు. నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రజలు వలసలు వెళ్ళకుండా ఉన్న ఊళ్ళలోనే ఉపాధి పనులు కల్పించాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.



కలెక్టర్‌కు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి మంత్రాలయం ఇన్‌చార్జి

ఆదోని టిడిపిలో ఐక్యత పెరిగేనా..?


- ఇన్‌ఛార్జి పదవికి పెరుగుతున్న ఆశావహులు

ప్రజాశక్తి-ఆదోని

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడిచింది. ఆదోనిలో మాత్రం టిడిపి నాయకుల మధ్య విభేదాలు సమసి పోలేదు. పార్టీ కార్యక్రమం అధికార కార్యక్రమం ఉన్న వేర్వేరుగానే నిర్వహిస్తున్నారు. నాయకుల మధ్య విభేదాలు కారణంగానే ఓటు బ్యాంకు లేని బిజెపి ఆదోని ఎమ్మెల్యే కైవసం చేసుకుందని టిడిపి కార్యకర్తలు అంటున్నారు. ఇప్పటికీ విభేదాలు ఉన్న నాయకులను పిలిచి సరిచేయాల్సిన అధిష్టానం చోద్యం చూస్తూ కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తుంది. ఆదోని ఇన్‌ఛార్జిని మారుస్తారనేది కూడా చర్చసాగుతోంది. ఈనేపథ్యంలో ప్రజాశక్తి ప్రత్యేక కథనం....

మీనాక్షి నాయుడుకే అవకాశాలు ఎక్కువ ?

టిడిపి ఆవిర్భావం నుండి మీనాక్షి నాయుడు కుటుంబం టిడిపిలోనే ఉంది. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి రాయచోటి రామయ్యకు పోటీగా మీనాక్షి నాయుడు టిడిపి అభ్యర్థిగా బరిలో దిగి స్వల్ప ఓట్లు తేడాతో ఎమ్మెల్యేగా ఓడిపోయారు. 1994, 1999 వరకు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా మీనాక్షి నాయుడు ప్రాతినిధ్యం వహించి టిడిపికి కంచుకోటగా ఆదోనిని తీర్చిదిద్దారు. సర్పంచి, ఎంపిటిసి, కౌన్సిలర్ ,నామినేటెడ్ పోస్టులు సైతం కైవసం చేసుకుంటూ ఎందరికో రాజకీయంగా అవకాశాలు కల్పిస్తూ టిడిపి ఎదుగుదలకు సహకరించారు. 2004లో రాజకీయ సమీకరణలో భాగంగా బిసి మహిళ గుడిసే ఆదికృష్ణమ్మకు అధిష్టానం టికెట్ ఇచ్చింది. దీంతో నాయుడు వర్గం అప్పట్లో భగ్గుమన్నది. ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఓటమి పాలు కాగా కొత్తగా కాంగ్రెస్ తరపున సాయిప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. రాజకీయ పరిస్థితులు అనుకూలించకపోవడంతో మీనాక్షి నాయుడు ఇంటికే పరిమితమయ్యారు. కార్యకర్తలు, నాయకుల అభీష్టం మేరకు 2008లో మీనాక్షి నాయుడుకు ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగిస్తూ 2009లో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. స్వల్ప మెజార్టీతో అధికార పార్టీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిపై మీనాక్షి నాయుడు గెలుపొందారు. అధికారం లేకపోవడంతో మీనాక్షి నాయుడు



హవాకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సాయి ప్రసాద్ రెడ్డి కళ్లెం వేశారని అప్పట్లో చర్చ నడిచింది. 2014లో సాయిప్రసాద్‌రెడ్డితో మీనాక్షి నాయుడు తలపడి ఓటమిపాలయ్యారు. అధికారం టిడిపి కైవసం చేసుకున్నా ఇన్చార్జిగా పూర్తిస్థాయిలో నియోజకవర్గంలో పట్టు సాధించడంలో మీనాక్షి నాయుడు శ్రద్ధ చూపలేదని అప్పట్లో కొందరు విభేదించారు. మరోసారి 2019లో సాయి ప్రసాద్ రెడ్డితో తలపడిన మీనాక్షి నాయుడు ఓటమిపాలయ్యారు. మీనాక్షి నాయుడు నాయకత్వాన్ని విభేదిస్తున్నట్లు కొందరు అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు అప్పట్లో వాదోపవాదాలు జరిగాయి. అప్పటినుండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సూరం భాస్కర్‌రెడ్డి, గుడిసె ఆదికృష్ణమ్మ, మీనాక్షి నాయుడు నాయకత్వాన్ని విభేదిస్తూనే ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో మీనాక్షి నాయుడు వర్గంతో అడపాదడపా గుడిసె ఆదికృష్ణమ్మ కలిసినా సూరం భాస్కర్ రెడ్డి వర్గం దూరం పాటిస్తూనే ఉంది. ఇక్కడ ఉన్న రాజకీయ పరిస్థితులను సరి చేయకుండా అధిష్టానం ఉదాసీన వైఖరి అవలంబించడంతో గ్రూపు విభేదాలు ముదిరిపోయాయి. ఎన్నికలకు ముందు కూడా నాయకులు ఒకే తాటిపైకి చేరలేదు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో కూడా వేర్వేరుగానే ఏర్పాట్లు చేశారని నాయకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే కూటమిలో భాగంగా బిజెపి అభ్యర్థిగా పార్థసారథి బరిలో దిగి సాయి ప్రసాద్‌రెడ్డిని ఓడించారు.

ఇన్‌ఛార్జి కోసం పెరిగిన ఆశావహులు

వయసు పైబడిందని మీనాక్షి నాయుడు నాయకత్వాన్ని అధిష్టానం మరోరకంగా ఉపయోగించుకుంటుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలు ఇతరులకు అప్పగిస్తారని చర్చ నడుస్తుంది. ఆదోని నియోజకవర్గానికి టిడిపి ఇన్‌ఛార్జిగా మీనాక్షి నాయుడే ఉంటారని, మార్పు ఉండదని పార్టీ అబ్జర్వర్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి ఈ నెల ఒకటిన ఆరెకల్లు గ్రామంలో స్మార్ట్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రకటించారు. అప్పటినుండి ఇన్‌ఛార్జి మార్పు జరుగుతుందో లేదో అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీ అధిష్టానం పెద్దల ఆశీర్వాదం తనకే ఉందని ఈనెల ఆఖరిలోగా ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తారని వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. మోడీ సభకు ప్రత్యేక వాహనాల్లో కార్యకర్తలను తరలించామని తమ పట్ల సానుకూలత ఉందని చెబుతున్నారు. అన్న చాటున తమ్ముడుగా పేరొందిన మీనాక్షి నాయుడు సోదరుడు ఉమాపతి నాయుడు పార్టీ పెద్దలను కలిసి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించాలని కోరినట్లు కూడా ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ లోకేష్‌తో చనువు పెంచుకొని అన్ని కార్యక్రమాల్లో ముందుండి నడిపిస్తున్న యువ నాయకుడు మారుతి నాయుడు కూడా ఇన్‌ఛార్జిపై ఆశలు పెట్టుకున్నట్లు తెలిసింది. మేనమామ మీనాక్షి నాయుడు ఆశీర్వాదంతో రాజకీయంగా రాణిస్తారని టిడిపి నాయకులు అంటున్నారు. బిసి మహిళగా తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని గుడిసె ఆదికృష్ణమ్మ అనేక సందర్భాల్లో పార్టీ పెద్దలను కోరినట్లు తెలిసింది. ఎమ్మెల్సీగా రెండోసారి నియామకమైన బీటి నాయుడు పేరు కూడా తెరపైకి వచ్చింది. పార్టీ క్యాడర్ సింహభాగం మీనాక్షి నాయుడు వెంట ఉందని, ఆయన చరిష్మా ఇంకా తగ్గలేదని, ఆయన తప్ప ఇతరులకు ఇన్చార్జి యిచ్చే ప్రసక్తే లేదని కార్యకర్తలు నాయకులు అంటున్నారు. ఇప్పటికీ మీనాక్షి నాయుడు మాటే చెల్లుబాటు అవుతుందని, ఈ నేపథ్యంలో ఇన్‌ఛార్జి మార్పు ఎలా సాధ్యమంటూ నాయకులు అంటున్నారు. అధిష్టానం నిర్ణయం పార్టీ పెద్దల మనసులో ఏముందో అంతు పట్టని ప్రశ్నగా మిగిలింది.

స్మశాన స్థలం ఆక్రమించడం తగదు : కెవిపిఎస్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

దళితుల స్మశాన స్థలాన్ని ఆక్రమించుకోవడం అమానుషమని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్. దేవ సహాయం, కాటికాపర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కలుగొట్ల రాజా రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న, చర్మ కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమాల అంతోని పేర్కొన్నారు. మండల పరిధిలోని కడివేళ్ళ గ్రామంలోని దళితుల స్మశాన స్థలాలను కెవిపిఎస్ బృందం ఆదివారం పరిశీలించింది. వారు మాట్లాడుతూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించుకొన్న వారిని దగ్గర నుండి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే స్మశాన వాటికకు రస్త ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో కుల వివక్ష, అంటరానితనం లేకుండా, గొడవలు జరగకుండా శాంతి నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సోగనూర్ రాముడు, గుడేకల్ ఆనందు, కలగొట్ల రంగన్న, కందనాతి రాజేష్,



మాట్లాడుతున్న కెవిపెస్‌జిల్లా అధ్యక్షులు దేవసహాయం

సతీష్, కడివెళ్ళ గ్రామ నాయకులు చంద్ర, ప్రసాద్, రాజశేఖరు, లాజర్, యోహాన్ మనోహర్, పరమేష్, పెద్ద బోడన్న, ఏలియా, బబ్లు, యేసేపు, ప్రవీను పాల్గొన్నారు.

పేదలకు సిఎం సహాయ నిధి వరం : ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు :సిఎం సహాయ నిధి పేదలకు వరంలా మారిందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మిగనూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది బాధితులకు రూ.6.57 లక్షల విలువైన సిఎం సహాయనిధి చెక్కులను ఆయన ఆదివారం అందజేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు నియోజకవర్గంలోని 122 మంది బాధితులకు రూ.1.12 కోట్ల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసినట్లు తెలిపారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, టిడిపి మండల



అధ్యక్షులు కేటీ వెంకటేష్ పాల్గొన్నారు. నందవరం మండలం మాచాపురం, నందవరం గ్రామాలకు చెందిన ఇద్దరు రైతులకు 80శాతం రాయితీతో రూ.10 లక్షల విలువ గల వ్యవసాయ డ్రోన్లను అందజేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.




మాట్లాడుతున్న హెచ్ఎం నారాయణ

ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఎపిహెచ్ఎంఎ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం రోజు నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు వై.నారాయణ, సంఘం ప్రధాన కార్యదర్శి డిసిహుస్సేన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలు, వాచ్‌మెన్ను వేతనాలు నెలవారీగా సక్రమంగా చెల్లించాలని, మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంట సహాయకుల సంఖ్యను పెంచాలని వారికి పెండింగ్‌లో ఉన్న 9, 10 తరగతి విద్యార్థుల మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు. ఉమ్మడి సర్వీస్ నిబంధనలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, క్లస్టర్ ప్రధానోపాధ్యాయుల పోస్టులను గ్రేడ్‌వన్ గా ఉన్నతీకరించాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక డిజిటల్ అసిస్టెంట్‌ను కేటాయించి ప్రధానోపాధ్యాయులకు పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఓంకార్ యాదవ్ ముఖ్య అతిథి గా హాజరై సంఘం కార్యకలాపాలు దిశా నిర్దేశం చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, ఆర్థిక కార్యదర్శి రమేష్ నాయుడు, కార్యవర్గ సభ్యులు రమేష్, శ్రీనివాస యాదవ్, రామచంద్రారెడ్డి, అస్లాం, ఎంఇఒ 2 అదాంబాష తదితరులు పాల్గొన్నారు.



మంత్రాలయ రాఘవేంద్రస్వామిని దర్శించుకుంటున్న సింగర్ దర్శన్ నారాయణ్

శ్రీ మఠంలో బుల్లితెర గాయకుడు, సరిగమప సింగర్

ప్రజాశక్తి-మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని బుల్లి తెర గాయకుడు, సీజన్ 20లో విన్నరయిన సరిగమప సింగర్ దర్శన్ నారాయణ్ ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయానికి వచ్చిన ఆయనకు శ్రీ మఠం సహాయక పిఆర్ఒ హోన్నాళ్ళి వ్యాసరాజాచార్ స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం బంగారు పల్లకి సేవలో దర్శన్ నారాయణ్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు శ్రీ మఠం దివాన్ శ్రీనాథాచార్ ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు.

దుకాణదారులు నిబంధనలు పాటించాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి - ఆదోని

బాణాసంచా విక్రయించేవారు నిబంధనలు పాటించాలని ఆదోని ఇన్‌ఛార్జీ డిఎస్‌పి భార్గవి పేర్కొన్నారు. మున్సిపల్ మైదానంలోని బాణాసంచ విక్రయ దుకాణాలను ఆమె ఆదివారం పరిశీలించి మాట్లాడారు. బాణాసంచా విక్రయదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదాలు జరగకుండా ఫైర్ డిపార్ట్మెంట్ సూచించిన సూచనలు పాటించాలన్నారు. ఆమె వెంట టూటౌన్ ఎస్ఐ రామనాథ్, పోలీసులు ఉన్నారు. **అలాగే..** మున్సిపల్ మైదానంలో టపాసుల దుకాణాలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవిశెట్టి ప్రకాష్ పరిశీలించి మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా టపాసులు విక్రయించినా, అధిక ధర వసూలు చేసినా వారిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఆదోని మున్సిపల్ మైదానంలో 11 దుకాణాలు ఉన్నాయన్నారు. ఫైర్ నిబంధనలు పాటించాలని కోరారు.

గోనెగండ్ల : దీపావళి సందర్భంగా అనుమతులు లేకుండా దుకాణాల్లో బాణసంచా



విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గోనెగండ్ల ట్రైనీ ఎస్ఐ అనీల్ కుమార్ పేర్కొన్నారు. గోనెగండ్లలోని పలు దుకాణాల్లో బాణసంచా విక్రయాలపై ఆయన ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణదారులు మాత్రమే బాణాసంచా విక్రయించుకోవాలన్నారు. అనుమతుల్లేకుండా బాణసంచా విక్రయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఉపాధ్యాయుల ఎంపికపై ప్రిన్సిపల్ హర్షం

ప్రజాశక్తి - ఆస్పరి

మెడా డిఎస్సీలో మండల పరిధిలోని పుట్టకలమర్రి గ్రామ సమీపాన ఉన్న ఏపీ మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం గర్వంగా ఉందని ప్రిన్సిపల్ తిప్పయ్య పేర్కొన్నారు. ఏపీ మోడల్ స్కూల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో కొత్తగా ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉషారాణి, రాధమ్మ, రాజేశ్వరి, జగదీష్, శ్రీకాంత్, మల్లేష్‌లకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో



చదివిన విద్యార్థులు గురువులుగా విద్యార్థులకు బోధించడం సంతోషంగా ఉందన్నారు. బాగా చదువు చెప్పి వాళ్ళ భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీర కుమార్, చాంద్ బాషా, ప్రసాద్, సోమలింగం, రుక్షణ పర్వీన్, షాహీన్ పర్వీన్, సంధ్యారాణి, భాగ్యలక్ష్మి, శైలజ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేపై దాడి హేయం : వైసిపి

ప్రజాశక్తి - మద్దికేర

మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిపై టిడిపి శ్రేణులు చేసిన దాడి హేయమైన చర్య అని వైసీపీ కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన విలేకరలతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మాజీ ఎమ్మెల్యేపైనే దాడికి దిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేట్ పరం చేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా వైసిపి పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందన్నారు. కృష్ణగిరి మండలం చిట్యాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సంతకాల సేకరణకు వెళ్తుండగా టిడిపి శ్రేణులు దాడికి యత్నించడం దుర్మార్గమన్నారు. ఎంపీపీ కారు అద్దాలు ధ్వంసం చేయడం దారుణమన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ టిడిపి శ్రేణులు అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోయిందని, ఇలాగే అరాచకాలు కొనసాగిస్తే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు, సుధాకర్, బత్తిని హరి పాల్గొన్నారు.

శ్రీ రంగంలో పీఠాధిపతులకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-మంత్రాలయం

మంత్రాలయ శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులకు శ్రీరంగంలో ఘన స్వాగతం లభించింది. ఆదివారం తమిళనాడు రాష్ట్రంలోని శ్రీ రంగనాథుడు వెలసిన శ్రీ రంగం పట్టణంలో క్షేత్ర పూజారులు వేద మంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ పూలమాల వేసి సాంప్రదాయ పద్ధతిలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనార్థమై ఆలయం చేరుకున్న పీఠాధిపతులను గౌరవ ప్రదంగా పల్లకిలో ఆశీనులు చేసి ఆలయం వరకు మోశారు. ఈ సందర్భంగా అశ్వం, ఏనుగుతో భాజా భజంత్రీలతో ఆలయంలో ప్రవేశించిన పీఠాధిపతులు శ్రీ రంగనాథుని



దర్శించుకొని మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం శ్రీ రంగం ఆలయం నుంచి ఆలయ పూజారులు శాలువతో సత్కరించి ఫల పుష్పాదులు అందజేసి గౌరవించారు. ఆయన వెంట పీఠాధిపతుల పూర్వాశ్రమ కుమారులు రాజా ఎస్ అప్రమేయచార్, అల్లుడు కృష్ణ కౌశిక్ స్వామి సురేంద్రాచార్ తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE IIIrd Addl Jr.Civl Judge : Kurnool.
O.S.No.969/2024

1) V.Harish Kumar Reddy and Others. ...Plaintiffs

-Vs-

2) Vadagandla Yella Reddy and Others. ...Defendents.

2వ ప్రతివాదికి దావా సమన్లు

షేక్‌వలి తండ్రి మాసూమ్ వలి,
ప్లాట్ నెంబర్ 203, గణేష్ నగర్ - 2, కర్నూలు.

పై నంబర్ దావాలో వాది ప్లాంట్ లో కనపరిచిన షెడ్యూలు ఆస్తిని 4 భాగాలుగా విభజించి భాగా పరిష్కారం చేయమని (2) 05-06-2013 తేదీన 1వ ప్రతివాది, 2 ప్రతివాది పేర వ్రాయించి ఇచ్చిన రిజిస్టర్ G.P.Aను రద్దు చేయమని కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో 2వ ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 07-11-2025వ తేదీన పగలు 10:30 గంటలకు పైకోర్టులు హాజరై తెలుపుకొనవలెను లేనియెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

షెడ్యూలు

Land in Sy.No.203 of Chinna Tekur Village of Kallur Mandal, measuring about Ac.01.20 cents called as Gorumanu Chenu, with in Sub-Registration of Kallur and Registration District of Kurnool and bounded as follows :-

East : Land of Gidda Reddy
West : Land of Yogeswara Reddy
North : Land of Kurakula Ramudu
South : Land of Golla Veeranna

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

B.V.Ramana Reddy,
V.S.C. Sekhara Reddy,
వాదిపరం అడ్వకేట్లు, కర్నూలు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT KURNOOL.
E.P.No.344/2018 in O.S. No. 29/2011.

Bukka Samudram Lakshmi Devamma. ...D.Hr

-Vs-

Rami Reddygari Rajeswaramma
@Rajakka@ Ramasubbamma
W/o. Adi Narayana Reddy,
H.No. 4-31-2-6-A, Bhavani Nilayam,
3rd floor, M.Rama Chandra Rao Building,
Balaji Nagar, Kurnool City. ...J.Dr

NOTICE TO J.Dr Under O-21, R-43 C.P.C

పై నెంబర్ E.P లో D.Hr తనకు రావలసిన E.P మొత్తమును రాగోరి అమలు అర్జీ తాకలు చేస్తూ J.Dr తాలూకు షెడ్యూలు దాఖల చిరాస్తిని జప్తి చేయుటకు అర్జీ తాకలు చేసినాడు. ఇందులో J.Dr అయినా నీకు అక్షేపనులు ఉన్న 17-11-2025వ తేదీన పగలు 10:30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొన వలెను. లేనియెడల పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

షెడ్యూలు

Movable Property Situated in H.No. 4-31-2-6-A, Bhavani Nilayam, 3rd floor, M.Rama Chandra Rao Building, Balaji Nagar, Kurnool City.

1. Colour T.V.	: Rs. 20,000/-
2. Fridge	: Rs. 4,000/-
3. Sweing Machine	: Rs. 3,000/-
4. Almirah (steel make)	: Rs. 1,000/-
5. Furniture (Double cots with beds& chairs etc.,)	: Rs. 20,000/-
6. Fans	: Rs. 2,000/-
Total	: **Rs. 50,000/-**

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

M. నాగప్ప,
డి.హెచ్.ఆర్. అడ్వకేటు, కర్నూలు.
సెల్ : 9963996301

IN THE COURT OF THE VI ADDL. CIVIL JUDGE (JR. DIVISION) AT CHITTOOR
O.S. No.727 of 2023

Between:
Union Bank of India, High Road Branch, Rep. by its senior Branch Manager ....Plaintiff
And
Unlimited Silk House, Rep, by its Proprietor, Jayaramudu (Died) by his LRS & 3 others .....Defendants

NOTICE TO DEFENDANTS 2 & 3

D2. Smt. E. Saraswathi, W/o late. Jayaramudu, aged 60 years, House wife,
D3. E. Srinivasulu, S/o. Late. Jayaramudu, aged 33 years, Hindu, Private employee,
Nos. 2 & 3 are residing at R/at. Flat No. 304, K.B.K. Residency, Near Sai Baba Temple, Balaji Nagar, Kurnool Town & Dist -518006.

Sir/Madam, Please take notice that the plaintiff-bank filed the above suit against defendants for recovery of money. The above matter is posted to **06-11-2025** for your appearance and for objections if any. Please take notice and be present on the said date before the Hon'ble court by **10-30 A.M.**, to raise objections, if any, either in person or through your counsel. If failed to do so, the matter will be decided ex-parte in your absence.

Sd/-**SRI D.RAJENDRA REDDY**
ADVOCATE,CHITTOOR

ప్రజలకు, పోలీసులకు దీపావళి శుభాకాంక్షలు

కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్



జిల్లా ప్రజలకు, జిల్లా పోలీసులకు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి.. చీకట్లను పారదోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలతో కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా టపాసులు నిల్వ చేసినా, అమ్మినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో షాపులు, గోడౌన్లలో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయాలని పోలీసులు తనిఖీలు నిర్వహించారు. దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా , అత్యవసర సమయంలో డయల్ 112 గాని , ఫైర్ స్టేషన్ డయల్ 101 కు గాని , డయల్ 100 కు గాని సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు ఎస్‌పి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు జరిపినా , అక్రమంగా నిల్వ ఉంచినా ఆ సమాచారం తెలిసిన వారు పోలీసులకు తెలియ జేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

ప్రాచీన సాంప్రదాయ కళలను ప్రోత్సహిస్తాం

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్



నవంబర్ 1 నుంచి 7 వరకు జరిగే కర్నూలు ఉత్సవ్ లో ప్రాచీన సాంప్రదాయ కళలను ప్రోత్సహిస్తామని టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు ప్రతి ఓబులయ్య తెలిపారు. ఆదివారం రాత్రి టీజీవి కళాక్షేత్రంలో పిడుగు చిన్న సుబ్బరాయుడు జానపద గేయాలు, డి లక్ష్మీ మహేష్ శ్రీ కృష్ణ రాయబారం హరికథ గానం చేశారు. జానపద కళాకారులు పిడుగు చిన్న సుబ్బరాయుడు, భాగవతా కళాకారిణి లక్ష్మీ మహేష్‌ను సత్కరించారు. ప్రారంభోత్సవ సభలో అతిథులు మాట్లాడుతూ అంతరించిపోతున్న హరికథ, బుర్రకథ జానపద కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అధిక సంఖ్యలో శ్రోతలు రావటం ఆనందదాయకమన్నారు. మాజీ అధ్యక్షులు పి దస్తగిరి, రిటైర్డ్ ఎంఇఒ రాజారత్నం, నవీన్ కుమార్, కెవి రమణ, పి పి గురుమూర్తి లక్ష్మీకాంతరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల పారిశ్రామిక పర్యటన

ప్రజాశక్తి-హాలహర్వి

విద్యార్థులు విద్యతోపాటు వృత్తి విద్యలోనూ రాన్నించాలి. హాలహర్వి మండలం కెజిబివి ప్రిన్సిపల్ పద్మావతి అన్నారు. ఆదివారం ఆలూరు నియోజవర్గంలోని హాలహర్వి కెజిబివి పాఠశాలలో 9వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు విద్యలో భాగంగా వృత్తి విద్య కోసం ఒకేషనల్ కోర్స్ అప్పారెల్ ట్రేడ్ సిల్క్‌డెవలప్‌మెంట్ సంబంధించి ఆదివారం ఆలూరు లోని టెక్స్‌టైల్స్ పెద్ద పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు, ఇతర అంశాలపై ఒకేషనల్ ట్రైనర్ జి.సునీత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరిశ్రమను సందర్శించి కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ వర్క్, జిగ్ జాగ్, హ్యాండ్లూమ్ యూనిట్‌ను విద్యార్థులు సందర్శించారు. వృత్తి విద్య యొక్క అవశ్యకతను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హారిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే విరుపాక్షిపై విమర్శలు తగదు

ప్రజాశక్తి- దేవనకొండ

ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షిపై ఆలూరు టిడిపి ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి విమర్శలు చేయడం తగదని వైసిపి వాల్మీకి సంఘం నాయకులు కందనాతి రంగన్న, జొన్నల అంజి, రాజు, బంగారు రాజశేఖర్ అన్నారు. ఆదివారం మండల జడ్‌పిటిసి కిట్టు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 16న ఓర్వకల్లు ఎయిర్ పోర్టులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వాల్మీకిలను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే వినతిపత్రం అందించారన్నారు. దీనిని ఆసరగా చేసుకుని వైకుంఠం జ్యోతి ఎమ్మెల్యేకు తెలుగు తప్ప ఇంగ్లీషు, హిందీ రాదనడం సరైనది కాదని మండిపడ్డారు. ఆలూరు నియోజకవర్గంలో వాల్మీకుల ఓటర్లు అత్యధికంగా ఉన్నాయని రాబోయే రోజుల్లో వాల్మీకి ఓట్లు చాలా కీలకమని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసిపి వాల్మీకి నాయకులు గుజ్జల జనార్దన్ నాయుడు, మద్దిలేటి, సురేష్,బోయ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సిగ్నల్ లైట్ల ఏర్పాటుతో ట్రాఫిక్ నియంత్రణ

-ఎస్సై శివాంజల్

ప్రజాశక్తి-మంత్రాలయం



ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో సిగ్నల్ ఏర్పాటుతో ట్రాఫిక్ నియంత్రణకు చెక్ పడుతుందని ఎస్ఐ శివాంజల్ తెలిపారు. ఆదివారం స్థానిక రామచంద్ర సర్కిల్ ట్రాఫిక్ నియంత్రణ పట్ల బాధ్యతగా సిబ్బందితో కలిసి విధులు నిర్వహిస్తున్న ఆయన పోలీసు రామకృష్ణ , హోంగార్డ్ ఖాజా మెహబూబ్‌తో కలిసి ప్రజాశక్తితో మాట్లాడారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై వస్తున్న భక్తుల రద్దీ పెరుగుతుందన్నారు. వాహనాల రాకపోకలకు తీవ్ర జాప్యం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి గురు, శని ఆదివారాల్లో ఉన్న సిబ్బందితోనే చాలా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఒక వైపు ప్రోటోకాల్, మరోవైపు భక్తులకు భద్రతతో పాటు స్టేషన్ పరిధిలోని గ్రామాల ద్వారా వస్తున్న ఫిర్యాదల విచారణ తదితర సమస్యలతో అవస్థలు పడుతున్నామన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రద్దీగా ఉన్న సమయంలో ఆటోలను కూడా లోపలికి అనుమతించడం లేదన్నారు. ఈ విషయం లో తమ కడుపులు కొడుతున్నారని, ఆటోవాలాలు ఎంత ఆవేదన చెందుతున్నారనే విషయం తనకు తెలుసని, తప్పని పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సిగ్నల్స్ లైట్ల గురించి శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల స్వామిదృష్టికి తీసుకెళ్ళగా వెంటనే సానుకూలంగా స్పందించిన ఆయన మా కష్టాలను త్వరలో తొలగించేందుకు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు రాఘవేంద్ర సర్కిల్‌లో సిగ్నల్ లైట్లు ఏర్నాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని శ్రీ మఠం మేనేజర్ సి, ఇఇ సురేష్ కోనాపూర్‌కు ఆదేశాలు జారీచేశారని సంతోషం వ్యక్తం చేశారు. సిగ్నల్ లైట్ల ఏర్పాటుతో ఇక భక్తులకు, మాకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని సిగ్నల్ గమనిస్తూ వాహన దారులే వెళ్తారన్నారు. అతిక్రమించిన వాహన దారుల పై జరిమానాలు ఉంటాయని, ఆన్‌లైన్ ద్వారా నేరుగా సమాచారం వారికే వెళ్తుందని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో నిరంతరం శ్రమిస్తున్న హోంగార్డ్ ఖాజా మెహబూబ్‌కు ఉపసమనం కలుగుతుందని తెలిపారు.

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ఆపాలి

కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో వైసిపి

ప్రజాశక్తి - కోసిగి

మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వైఎస్ఆర్ ఆదేశాల మేరకు కోటి సంతకాలు సేకరణ ఉద్యమంలో భాగంగా ఆదివారం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం వైఎస్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా కార్యదర్శి పి.మురళీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమ్మ గుడి, సిద్ధప్ప కాలనీలో సంతకాల సేకరణ నిర్వహించారు. వారు మాట్లాడుతూ కొత్తగా నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా, ప్రజా నిధులతో నిర్మించిన భవనాలు, ఆసుపత్రులను ప్రభుత్వ ఆధీనంలో తీసుకోవాలన్నారు. ప్రతి జిల్లాలో విద్యా , వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో గత వైసిపి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య అంధానంత దూరమవుతుందని , విద్యార్థులు ఫీజులు భరించలేక , నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. ప్రజారోగ్య వ్యవస్థ క్షీణించి లక్షల కోట్లు విలువ చేస్తే ప్రజాఆస్తులు ప్రైవేటుపరమై, ప్రజలను దోచుకునేందుకు ప్రైవేటు యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వమే పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెండేకల్లు ఈరన్న , బెట్టన్న గౌడు , నాడిగేని నాగరాజు , జగదీష్‌స్వామి , కాంట్రాక్ట్‌నాగరాజు, గాణిగి వీరాస్వామి, కొరివి నాగరాజు, కట్టెల నరసింహులు, అంజి, బొంబాయి బాబు, పోతుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు

ఉద్యోగుల డిమాండ్లపై సిఎం స్పందన హర్షం

ప్రజాశక్తి ఆదోని



దీపావళి కానుకగా నవంబర్ నెలనుంచి ఉద్యోగులకు డిఎను విడుదల చేయడం అర్హనీయమని ఎపిఎన్‌జిఒ అధ్యక్ష కార్యదర్శులు ఉషారాణి ,బజారి తెలిపారు. ఆదివారం ఎన్‌జిఒ హోమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం శుభ పరిణామం అన్నారు. ఆర్‌టిసి ఉద్యోగుల ప్రమోషన్లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. చైల్డ్ కేర్‌లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు. హెల్త్‌కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని రూ.50,000 నుండి రూ.1,00,000కి పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్‌ను రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల పైబడేలా పెంచడం, ఆరోగ్యశ్రీ (ఇహెచ్ఎస్) విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించారన్నారు. దీపావళికి ముందే ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని పట్టుబట్టి, ఆ సమావేశాన్ని సాధించగలిగిన ఎపిజెఎసి అధ్యక్షులు విద్యాసాగర్ , ప్రధాన కార్యదర్శిడి.వి.రమణకు ఉద్యోగ సంఘాల తరఫున అభినందనలు తెలిపారు. పిఆర్‌సి కమిటీ ఏర్పాటు విషయంలోనూ, 57వ మెమో ప్రకారం సుమారు 11,000 మంది ఉద్యోగులను ఒపిఎస్ పద్ధతిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడాన్ని కూడా జెఎసి హర్షించిందన్నారు. మిగిలిన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు.

కార్యవర్గ సభ్యుల ఎన్నిక : లక్ష్మి , మంజునాథ్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున, గౌస్ పీరా, థామస్, నాగేంద్ర, సురేష్, ఉమెన్స్ సెక్రటరీ సౌజన్య, ప్రమీలమ్మ వున్నారు.

శివారు ప్రాంతాలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-ఆదోని



శివారు ప్రాంతాలలో సమస్యలు తిష్ట వేశాయని అధికారులు పరిష్కారానికి కృషి చేయాలని టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి మాజీ ఇన్‌ఛార్జి గుడిసె అదికృష్ణమ్మ తెలిపారు. ఆదివారం బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న పద్మశాలి నగర్‌లో పర్యటించారు. రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, కాలనీలోని రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. వర్షాకాలంలో రహదారులు బురదమయంగా మారి నడవడానికి కూడా అనుకూలంగా లేదని తెలిపారు. డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షపు నీరు ఇళ్లలోకి చేరి దుర్వాసన, దోమలు స్వైర విహారం చేయడం వల్ల రోగాల బారిన పడుతున్నామని వాపోయారు. గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ సమస్యలను ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగాకృషి చేస్తామని హామీ ఇచ్చారు. నాయకులు విఎంగోపాల్ ,బాబురావు, దేవేంద్ర,లక్ష్మీనారాయణ,నాగరాజు, పద్మశాలినగర్ కాలనీవాసులు వున్నారు.

శ్రీ మఠంలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-మంత్రాలయం : మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ఆలయాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ టి.మల్లికార్జున రావు ఆదివారం సతీ సమేతంగా దర్శించు కు న్నారు. ముందుగా ఆయ నకు శ్రీమఠం సహాయక పిఆర్‌ఒ హొన్నాళ్లి వ్యాసరాజాచార్ స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు స్వీకరించారు. సిఐరామాంజులు ఆదేశాలమేరకు ఎస్ఐ శివాంజల్ భద్రత కల్పించారు. ఆయన వెంట పోలీసులు సురేంద్ర, రంగస్వామి ఉన్నారు.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాశక్తి - చిప్పగిరి



చిప్పగిరి మండల పరిధిలోని డేగల హాల్ గ్రామంలో స్వర్గీయ పెద్ద పోతన్న కుమారుడు ఓబులేసు డిఎస్సీలో ప్రతిభ సాధించి హిందీ పండితులగా విజయం సాధించిన సందర్భంగా గ్రామస్తులు ఆదివారం ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో చిప్పగిరి వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య, పంచాయతీరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్డోన ఓబులేసు, జిల్లా అధికార ప్రతినిధి ఉనేబది మల్లికార్జున, చిప్పగిరి మాజీ ఎంపిటిసి మల్లికార్జున, తాలూకా బూత్ కన్వీనర్ లోకనాథ్, సీనియర్ నాయకుడు కుందన గుర్తి నాగప్ప, డేగల పాడు గ్రామ పెద్దలు జూటూరు లాల్ స్వామి, దయ్యాల పోతున్న తదితరులు పాల్గొన్నారు.